# దైవిక పరిపాలన

**పాఠ్యోద్దేశం:** ఇశ్రాయేలీయుల కొరకైన దేవుని పునఃసంపాద్య కార్యక్రమము (God's recovery program) భౌతిక ఏర్పాటు (physical separation) మరియు దైవీక ప్రభుత్వము (divine government) అనువాటిని కలపుకొనియున్నదని చూపించుట.

## ఉపోద్ఘాతము

*నా ప్రియునిగూర్చి పాడెదను వినుడి అతని ద్రాక్షతోటను బట్టి నాకిష్టుడైనవాని గూర్చి పాడెదను వినుడి. సత్తువ భూమిగల కొండమీద నా ప్రియునికొక ద్రాక్షతోట యుండెను. యెషయా 5:1*

విశ్వాసహీనులలోనుండి ప్రత్యేకింపబడిన ప్రజలను పరిపాలించుటకైన దేవుని సంకల్పమును అబ్రాహాము, విశ్వాసులైన అతని సంతతివారైన యూదులకు దేవుడు చేసిన నిబంధనలు స్థిరపరచినవి. దేవుడు ఆదిలో రూపొందించిన తన సంకల్పములో మోషే ధర్మశాస్త్రమునుగాని, లేవీ యాజకత్వమునుగాని చేర్పినట్లు అగుపించదు. అయితే యూదులు నాశనము కాని నియమమును అతిక్రమించుట వలన అవి తరువాత చేర్చబడినవి (గలతీ. 3:19; ఆది. 26:5).

నీవిష్టపడినయెడల, జీవ నియమమును అతిక్రమించియుండని ఇశ్రాయేలు జనాంగము, కనానులో ఎట్లుండియుండెడిదో దృష్టీకరించుట (visualize)కు ప్రయ త్నించుము. విశ్వాసులైన ఇశ్రాయేలీయుల కొరకు ఎట్టి జనాంగమును ఆయన మనస్సులో కలిగియుండెనో, ఆలాగున ఎన్నడును జరుగనందున దానిని మన మెన్నడును ఖచ్చితముగా ఎరుగలేము. కాని ఐగుప్తులో విశ్వాసముగల ఇశ్రాయేలీయు లను దేవుడు కనుగొనియుండినయెడల, మోషే ధర్మశాస్త్రమును చేర్చు అవసరత గాని యాజకత్వమును మార్చు అవసరతగాని లేకుండెడిదని మన మెరుగుదుము. అబ్రాహాము లోబడిన నాశనము లేని జీవనియమమును కలిగినవారైన ఇశ్రాయే లీయులు మాత్రమే కనాను దేశమునకు వెళ్ళియుండెడివారు. లేవీ యాజకత్వము గాక మెల్కీసెదెకు యాజకత్వమే అమలులో యుండెడిది. విస్తృత కర్మకాండ వలన ఎక్కువ నాటకీయముగా (dramatic) కాక, ఆరాధన, బల్యర్పణ, దశమ భాగములతో కూడిన సామాన్య బలిపీఠముతో సరిపోయెడిది (ఆది. 12:7; 14:20; 22:13).

ఇశ్రాయేలీయులలో దేవుడు విశ్వాసమును కనుగొనియుండినయెడల వారిని నీతిమంతులుగా తీర్చియుండెడివాడు (ఆది. 17:1-5). **ఇశ్రాయేలీయుల కొరకు ఎంత వ్యత్యాసముగల కార్యములు జరిగియుండెడివో!** తాను కోరిన విధముగా దేవుడు వారిని పరిపాలించియుండెడివాడు. ఒక తండ్రి తన ఇంటి వారిని ఏ రీతిగా పాలించునో ఆ రీతిగానే ఆయన పాలించియుండెడివాడు (నిర్గమ 4:22). నిశ్చయముగా, దేవుడు లోకమునకు కనుబరచగోరిన జనాంగమిట్టిదే. జాతి యావత్తు ఒక పెద్ద కుటుంబముగా పనిచేయు దైవీక ప్రభుత్వమును దేవుడు తన మనస్సులో ఆలోచించి యుండవచ్చును లేదా ఇశ్రాయేలీయులు విశ్వాసులుగా ఉండరని ఆయన ఎరిగియుండవచ్చును. కాబట్టి ఆయన స్థాపించినదేదో దానిని ఎల్లప్పుడు తన మనస్సులో ఆలోచించియే యుండెను. మోషే ధర్మశాస్త్రమును రాజ్యాంగ (civil) మరియు ఆత్మీయ చట్టముగా కలిగియుండిన దైవీక ప్రభుత్వమదే. లేవీ యాజకత్వము చేతను ఆయా సమ యములలో స్థానిక బలవంతుల చేతను (local strong man) అది అమలు జరుప బడుచుండెను.

తన రెండవ రాకడలో యేసు ఒక రాజ్యము స్థాపించునని మత ప్రపంచములో కొందరు యేసు కొరకు ఎదురు చూచుచున్నట్లు అగుపించుచున్నది. ఒక వేళ వారు ఆ రాజ్యమును గూర్చి ఆలోచించియుండిన యెడల కనానులో దేవుడు స్థాపించిన జనాంగము వంటి దానిని తమ మనస్సులో వారు కలిగియుండవచ్చును. లేదా, దేవుడు స్థాపింపగోరినదియు ప్రజల అవిశ్వాసమును బట్టి ఆయన స్థాపింపలేక పోయిన దియునైన రాజ్యమును తమ మనస్సునందు కలిగియుండవచ్చును. మానవ ప్రమేయ మైన దేవుని రాజ్య భవిష్యత్తు చరిత్రను గురించి కాకుండా వెయ్యేళ్ళ పరిపాలన సిద్ధాంతమును నమ్మువారు తమ సిద్ధాంతముతో గందరగోళము కలిగియున్నట్లు కనబడుచున్నారు. ఈ రెండు విషయములలోను భౌతిక ఇశ్రాయేలు మరియు దేవుని రాజ్యమునకు ఏమి జరిగినది అనునది గతించిపోయిన చరిత్రయే. దాని ఉద్దేశములు నెరవేరిపోయినవి. మెస్సీయను మన కనుగ్రహించునట్లు యూదుల జనాంగమును దేవుడు వినియోగించుకొనెను. నేడు మనమాయనను కలిగియున్నాము. ఆయనే యేసు క్రీస్తు, అందువలన భూమిపై మరియొక భౌతిక రాజ్యమును దేవుడు స్థాపించి సాధించ వలసిన ఉద్దేశ్యమేమి? అవసరము లేదు అనేది బైబిలు జవాబుయై యున్నది. తన ప్రజల కొరకైన దేవుని సంకల్పమునకు అది ఒక పెద్ద వెనుకడుగుగా యుండెడిది.

"క్రీస్తునందలి దేవుని రాజ్యమునకు నేడు ప్రజలు స్పందించక పోయిన యెడల నిత్య నాశనపాత్రులగుదురు" (హెబ్రీ. 12:28,29). ఆదాము హవ్వలు పాపము చేసిన తరువాత మానవుల కొరకు భూమి మీద దేవుడు చేసిన అత్యంత శ్రేష్టకరమైన ఏర్పాటును మనము కలిగి యున్నాము. మన భౌతిక దేహములలో మనము జీవించు నంత కాలము ఏదెనుతోట స్థాయి సంబంధమును సాధింప మనకు సాధ్యము కాదు. అందువలన తన రాజ్యములో నున్న తన కుమారులకు పరలోకమే తరువాయి మజిలి.

## పాఠము

ఒక **భౌతిక జనాంగములో తానే రాజుగా పరిపాలన చేయు తన రాజ్యమును దేవుడు** బయలుపరచుకొనవలసిన సందర్భమొకటి గలదు. అబ్రాహాము అతని సంతానము ద్వారా దీని కొరకై పని ప్రారంభించెను (ఆది. 12:2). మోషే కాలము నాటికి దేవుడు అబ్రాహాము సంతానమును, "ఇసుక రేణువుల వలె" విస్తరింపచేసెను (ఆది. 22:17). దేవుడు అబ్రాహాముతో చెప్పిన ఈ మాట నెరవేరునప్పటికి రమారమి 400 సంవత్సరములు గతించిపోయినవి. లక్షలకొలదిగా ఇశ్రాయేలీయులు వృద్ధి చెందిరి. కానీ ఒక సందర్భములో ఇశ్రాయేలీయులనందరిని దేవుడు తుడిచివేసి, మోషే ద్వారా దీనినంతటిని ఆరంభించుటకు ఇష్టపడెను. ఇశ్రాయేలు సంతానమును మోషే ఐగుప్తులో నుండి వెలుపలికి తీసుకొని వచ్చిన వెనువెంటనే ఈ క్రింది సంఘటన సంభవించినది.

> *మరియు యెహోవా ఇట్లనెను ... నేను ఈ ప్రజలను చూచియున్నాను ఇదిగో వారు లోబడనొల్లని ప్రజలు. కావున నీవు ఊరకుండుము నా కోపము వారిమీద మండును, నేను వారిని కాల్చివేసి నిన్ను గొప్ప జనముగా చేసెదనని మోషేతో చెప్పెగా.* నిర్గమ. 32:9,10

ఇశ్రాయేలీయుల పక్షముగా మోషే వాదించి, దేవుని మనస్సును మార్చెను. ఆ కాలమందలి విశ్వాసహీనులైన హెబ్రీయులను దేవుడు నాశనము గావించిన యెడల ఇతర జనాంగములు దేవుని దూషించెదరనునది మోషే వాదనయైయుండెను (నిర్గమ. 32:11-14). ఆయనే పరిపాలకుడై యొకజాతిని స్థాపించుటకొరకైన రెండవ కారణమును ఇది మనకిచ్చును. **దేవుడు లేనివారైన ఇతర జనాంగములకు దేవుని యొక్క శక్తిని నీతిని ఇది చూపించియుండెడిది.** తక్కువ స్థాయి ప్రజలతో దీర్ఘకాలిక సువార్త కార్య క్రమము నెరవేరుటలో పాపుల కొరకైన దేవుని ప్రేమను చూడగలము. విగ్రహారాధి కులైన ప్రజల ప్రభావము నుండి దేవుని ప్రజలను అది వేరు చేయకలిగి యుండుట మరియొక కారణమైయుండెను (ద్వితి. 12:2,3). సాధారణముగా, మెస్సీయ శరీరధారిగ వచ్చుటకు ఒక కుటుంబమును ఇశ్రాయేలు జనాంగము ఉత్పత్తి చేయవలసి యుండెనని చెప్పుటద్వారా, మనము మూడవ కారణమును చేర్చగలము. అయినను, ఈ వాగ్దానమును నెరవేర్చుటకు ఒకజాతి యావత్తు అవసరమై యుండక పోవచ్చును (గలతీ. 3:16).

**దైవికరాజ్యమనునది** మోషే ధర్మశాస్త్రము క్రింద నుండిన ఇశ్రాయేలు జనాంగమే. ఇది దేవుని నడిపింపును నేరుగా కలిగియుండిన జాతీయ ప్రభుత్వము లేదా దేవునిచే నడిపింపబడిన వారుగా గౌరవించబడిన అధికారులచే నడిపించబడినట్టిది. మోషే ద్వారా యెహోషువ ఆజ్ఞాపింపబడక పూర్వము ఇశ్రాయేలు ప్రజలను ఒక జాతిగా సిద్ధము చేయుటకు ఈ క్రింది సంగతులు ముందుగానే సంభవించి యుండెను (ద్వితీ. 34:9). కరుణాపీఠమును కలిగియుండు నిబంధన మందసము నిర్మింప బడినది. అది దేవుని సన్నిధికి ప్రాతినిథ్యమును (representation) వహించును. ఇశ్రాయేలు ప్రజలను స్థిరపరచుటకు అది వినియోగింపబడెను (యెహోషువ 3:3ff). లేవీ యాజకత్వము, ఆలాగుననే పాపముల కొరకైన బల్యర్పణ విధానము స్థాపింప బడెను. ధర్మశాస్త్రగ్రంథమును వారు కలిగియుండిరి. అది వారికి రాజ్యాంగపరమై నట్టియు (civil) మతపరమైనట్టియు (religious) చట్టముగా పనిచేసియుండెను. ఈ క్రింది మాటలను దేవుడు యెహోషువతో పలికెను.

> *ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటిప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు.* యెహోషువ 1:8

యెహోషువాచే నడిపింపబడిన ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచివచ్చిన అదే ప్రజలు కారని మనము జ్ఞాపకము చేసికొందము. అయితే **వీరు వారికి మార్గములో పుట్టిన పిల్లలు మాత్రమే** (యెహోషువ 5:6,7). వారు బ్రతుకు దినములలో అధిక భాగము, వారు దేవుని శక్తికి, ప్రేమకు మరియు ఉగ్రతకు ప్రత్యక్షసాక్షులై యుండిరి. ఇప్పుడు వారు యొర్దాను నది పాయలుగా చీలిపోవుట మరియు యెరికో గోడలు నేల కూలిపోవుట ప్రత్యక్షముగా చూడవలసినవారైయుండిరి. (యెహోషువ 3:13-17; 6:20). సౌర కుటుంబ కదలిక (solar system movements) ఆగిపోవుట, ఆకాశము నుండి పడిన వడగండ్లవర్షమును వారు చూడవలసియుండిరి (యెహోషువ 10:11,12). కందిరీగల సమూహము (hornet) యుద్ధములో వారికి సహాయము చేయవలసి యుండెను (యెహోషువ 24:12). యెహోషువకు సహాయము చేయుటకు దేవుని యొద్దనుండి సైన్యాధిపతి (captain) పంపబడెను (యెహోషువ 5:13-15). ఈ బానిసల సంతతి ద్వారా కనానులో 31 మంది రాజులు నాశనము గావింపబడవలసి యుండిరి (యెహోషువా 12:24; 23:10). తన ఉద్దేశ్యములను నెరవేర్చుకొనుటకు దేవుడు కనాను రాజుల హృదయములను కఠిన పరిచెను. (యెహోషువ 11:20; రోమా. 9:22,23).

ఒక జాతిగా ఇశ్రాయేలీయులు స్థిరపడుటకు తోడ్పడు అనేక ఇతర విషయము లను ఈ పై సంగతులు సాధించినవి. దేవుడు తీర్పుచేసి దుర్మార్గులుగా కనుగొనిన జనాంగములను అవి నాశనము చేసెను (యెహోషువ 3:10). దేవుని రాజ్య పౌరుల కొరకు కనాను భూభాగమును సిద్ధపరచి, జీవము గల దేవుడు వారి మధ్య నుండెనని నిరూపించినవి. యెహోషువ నాయకత్వము లోను, తదనంతర కాలములోను ఇశ్రాయేలు కుమారులు చరిత్రలో ఎన్నడు లేనంతగా దేవునికి విధేయులైయుండినట్లు కనబడుచున్నారు (యెహోషువ 2:6,7). తీవ్రమైన కొన్ని పొరపాట్లు యెహోషువచే చేయబడెను. అవి తర్వాత కాలములో ఇశ్రాయేలీయుల బాధలకు హేతువు లాయెను. గిబియోనీయుల విషయములో అతడు దేవుని సలహాను అడుగకపోయెను. తప్పు

లితముగా, వారు అతనిని హేళన (fooled him) చేసి యూదులతో కలిసి జీవించిరి (యెహోషువ 9:3-15). అంతేగాక, మెట్టల (mounds) మీద కట్టబడిన పట్టణములను ఆయన కాల్చివేయలేదు. అన్యదేవతలను పూర్తిగా పారవేయలేదు (యెహోషువ 11:13; 24:23).

సమస్తమును చక్కబడిన తరువాత ఒక దైవిక రాజ్యముగా ఇశ్రాయేలీయులు ఎట్లు పనిచేసిరో మరియొకమారు పరికించెదము. దేవుడే వారి ఏలికయైయుండెను (న్యాయా. 8:23; 1 సమూ. 8:7). కేంద్రప్రభుత్వము (central head) గాని పార్లమెంటు గాని శాసనసభగాని వారికి లేవు. కష్ట సమయములయందు తప్ప పటిష్టమైన సైన్యము వారికి లేదు (యెహోషువ 24:28; న్యాయాధి. 1:1). చట్టములు రూపొందించు కొన వలసిన అవసరత వారికి లేకుండెను. వారు చేయవలసినదెల్ల దేవునిచే గ్రంథములలో వ్రాయబడిన వాటిని అనుసరించుటయే (యెహోషువ 24:26). అయినప్పటికిని, చట్టములను వ్యాఖ్యానించి, వాటిని అమలు జరుపుటకు పటిష్టమైన న్యాయ విచారణ పద్ధతి (judicial system) వారికుండెను. ఈ క్రింద వారి యొక్క సమావేశములలో ఒకదాని గూర్చి వ్రాయబడిన వివరణ ఈయబడినది.

> *యెహోషువ ఇశ్రాయేలీయుల గోత్రముల వారి నందరిని షెకెములో పోగుచేసి, వారి పెద్దలను వారి ప్రధానులను వారి న్యాయాధిపతులను వారి నాయకులను పిలిపింపగా వారు వచ్చి దేవుని సన్నిధిని నిలిచిరి.* యెహోషువ 24:1

మోషేతో పాటు నాయకత్వములో పాలుపొందిన డెబ్బది మంది పెద్దలు తమ తమ పదవులను కలిగియుండిరి (సంఖ్యా. 11:16,17). అనేక స్థాయిలలో నాయకత్వము అందుబాటులో ఉండెను (నిర్గమ. 18:21-23). దేవుని నుండి ప్రజలకు సందేశములను అందించు ప్రవక్తలును, ప్రవక్త్రినులు నాయకులతో కలిసి పనిచేయుచుండిరి (న్యాయాధి. 4:4; 1 సమూ. 4:1; 8:20). పురములన్నింటిలోనూ ద్వారములయొద్ద స్థానిక న్యాయస్థానములు యేర్పాటు చేయబడి శిక్షలు అమలు జరుపబడుచుండెను (ద్వితీ. 17:1-9).

**అహరోను** రక్త సంబంధులలో నుండి అభిషేకింపబడిన ప్రధాన యాజకుడు ఒకడుండెడివాడు (నిర్గమ. 29:9). యాజకులు సాక్ష్యపు గుడారము పట్ల శ్రద్ధ వహించి, బలులను అర్పించెడివారు (సంఖ్యా. 18:1; హెబ్రీ. 5:1, 8:3). **ప్రధాన యాజకుడు** లేవీయులకు విధులను నిర్ణయించెడివాడు నాయకులలకు ఆజ్ఞలను జారీచేసెడివాడు (సంఖ్యా. 4:19; 27:18,19). యాజకులలకు పురములీయబడినవి (లేవీ. 25:32; సంఖ్యా 35:2). దేవునికి అర్పించబడిన కానుకలు లేవీయుల జీవనోపాధికొరకు అనుగ్రహింప బడుచుండెను (సంఖ్యా. 18:8).

ధర్మశాస్త్ర ఉపదేశమును (ద్వితి. 31:11; 33:8,10) సాక్ష్యపు గుడారపు కాపుదలయు (సంఖ్యా. 1:50; 3:6) **లేవీయుల** విధులైయుండెను. ప్రధాన యాజకులకు వారు పరివారకులై యుండియు, కొన్నిమారులు న్యాయాధిపతి యొక్క పాత్రను వహించి యుండిరి (ద్వితీ.17:9). ప్రజలకు సేవ చేయ గలుగునట్లు జాతీయ వార్షికా దాయము (national annual income) లేవీయుల సహాయార్థము ఖర్చయ్యెడిది. ఇశ్రా యేలీయులు తమ నాయకునిగా యెహోవాను తిరస్కరించిన పిమ్మటనే సైన్యము కొరకు మరియు రాజు యొక్క గృహోపకరణము కొరకు వారధికముగా పన్నులు చెల్లింప బలవంతపెట్టబడిరి (1 సమూ. 8:10-18).

సంఘ ప్రభుత్వ విషయములో చేయుచున్నట్లుగా, దైవికమైన ప్రభుత్వము (theocracy) ను అనాచరణీయ (impractical) మని ఎంచి సాధారణముగా నేడు చాలా మంది దానిని తృణీకరించుచున్నారు. తమ పాపములకు అనుకూలమౌనట్లు నియమములను మార్పు చేయగల అధికారమును కలిగియుండవలెనని మానవులు కోరుచున్నట్లు అగుపించుచున్నది. దేవుడు తానే రాజైయున్నందున, మానవునికి అట్టి అవకాశమును యీయడు.

ఇశ్రాయేలీయులు ఒక బలమైన రాజ్యము కాగలిగిరి (న్యాయాధిప. 1:28). దైవీకేతరుడైన (non-divine) రాజు కావలెనని వారు అడుగక పూర్వము దాదాపు మూడువందల యేండ్లు దేవునినే తమ రాజుగా కలిగియుండి వారు పనిచేసిరి. ఇశ్రాయేలీయుల ఐగుప్తు నిర్గమము మొదలుకొని సొలొమోను రాజుగానున్న నాల్గవ సంవత్సరము వరకు నాలుగు వందల ఎనుబది యేండ్లు గడిచిపోయినవి. (1 రాజులు 6:1). తమ సొంత పాపములను బట్టి వీటిలో చాల సంవత్సరములు ఇశ్రాయేలీ యులకు చెడ్డవైయుండెను (న్యాయాధి. 2:20, 21). దేవుని యొద్ద నుండి వారు తొలగిపోయినందున, బానిసత్వంలో తమ విరోధులచే దేవుడు వారిని నలుగగొట్టెను. సహాయము కొరకు వారు మొరపెట్టినప్పుడు వారిని ఏలుటకు న్యాయాధిపతిని దేవుడు నియ మించెడివాడు (న్యాయాధి. 2:16). తాను ఏర్పరచిన రీతిలో దేవుడు వారిని ఏల నిష్టపడినను, ప్రజలు తరచుగా దేవుని సన్నిధిని మరచిపోయిరి.

ఇశ్రాయేలీయుల సమస్యలన్నిటికి బదులు, భూమిపై ఏ జనాంగమైనను ఎన్నడును అనుభవించియుండని అత్యంత శ్రేష్టమైన విధానము యిదేనని మనము ప్రక్షేపించవలసియున్నది. సహాయము చేయుటకు బలమైన సైన్యము లేకపోయినను, అదే సమయమున ఎనుబది సంవత్స రములు నిమ్మళముగా నుండిన జనాంగమేది? ఈ క్రింది వాక్యప్రకారము ఇశ్రాయేలీయులు ఈ శాంతికరమైన సమయమును అనుభవించిరి.

> *...ఆ దినమున మోయాబీయులు ఇశ్రాయేలీయుల చేతిక్రింద అణపబడగా దేశము ఎనుబది సంవత్సరములు నిమ్మళముగా ఉండెను.* న్యాయాధి. 3:29

ఆత్మీయపరమైనట్టియు, రాజ్యాంగపరమైనట్టియు చట్టముగా మోషే ధర్మ శాస్త్రమును కలిగియుండిన దేవునియొక్క ప్రభుత్వము బాగుగానే పనిచేసినది. అట్లయిన యెడల, ఐగుప్తులో దేవుడు విశ్వాసులను కనుగొనియుండిన యెడల దేవుని జనాంగమెంత మనోహరముగా నుండెడిదో!

దేవునికి ఒక జనాంగమెందుకు అవసర మాయెనో కారణములన్నియు మనకు తెలియకపోయినను "అంత్యదినములు" అని పిలువబడు క్రైస్తవయుగ కాలమునకు మానవులను సన్నిహితులుగా చేయుటకైన దేవుని ఉద్దేశ్యములను అది నెరవేర్చినదని మనము రూఢిగా ఎరుగుదుము (అపొ. కార్య. 2:17). "కాలము సంపూర్ణమైనప్పుడు జరుగవలసిన యేర్పాటు" ను మానవులకు కనుబరచు నిమిత్తము తన ప్రజలను ఎట్టి పరిస్థితులలో ఆయన కనుగొనియుండెనో ఆ పరిస్థితులలోనే దేవుడు వారితో పనిచేసియుండెను (ఎఫెసీ. 1:10). ఈ యేర్పాటు నేడు లోకమందున్నది. దేవుని ప్రజలకొరకొక భౌతిక రాజ్యమెన్నడు ఉండబోదు (1 కొరింథి. 15:24). మన తదుపరి పాఠములో, దైవీకేతరులైన రాజు (non-divine kings)లను కలిగి దాదాపుగా వెయ్యిసంవత్సరముల పాటు కొనసాగిన దేవుని రాజ్యమును గూర్చిన విశాల దృక్పథమును ఆలోచింతము. అది అంత ఆకర్షణీయమైన దృశ్యముగాదు.

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఐగుప్తులోనే దేవుడు విశ్వాసులైన ఇశ్రాయేలీయులను కనుగొనియుండిన యెడల ఎటువంటి జనాంగమును ఆయన స్థాపించి యుండెడి వాడు?
2. ఈ లోకములో దేవుడు వేరొక భౌతిక రాజ్యమును స్థాపించునని తలంచుట ఏల హాస్యాస్పదము?
3. దేవుడు భౌతిక రాజ్యమును స్థాపించిన కాలములో దానిని స్థాపించుటకు గల అనేక కారణములను వరుసగా వ్రాయుము?
4. యెహోషువ నాయకుడైనప్పుడు ఇశ్రాయేలీయులు ఒక జాతిగా ఏర్పడుటకు సహాయపడినవేమి? అంతకు మునుపే ఏమి సంభవించి యుండెను?
5. యెహోషువ నాయకత్వము వహించిన వారికిని, ఆరంభములో మోషేచే నడిపించ బడిన వారికిని గల భేదమేమి?
6. కనానుకు చేరగానే యెహోషువ నడిపించినవారు వేటికి సాక్షులు కావలసియుండిరి?
7. యెహోషువ ఆజ్ఞానుసారము ఇశ్రాయేలీయుల సైనిక విజయములు వేటిని సాధించెను?
8. యెహోషువ చేసిన కొన్ని పొరపాట్లు వరుసగా వ్రాయుము.
9. దైవీక రాజ్యముగా ఇశ్రాయేలీయులు ఎట్లు పనిచేసిరో వివరించుము?
10. కనానులో దేవుని ఉద్దేశానుసారముగా దేవునిరాజ్యము కొనసాగుటకు కావలిసిన ఏకైన మూల్యమేది?
11. విభిన్న ప్రభుత్వ విధానములతోనున్న యితర రాజ్యములకు సంబంధించి దైవిక రాజ్యముగా ఇశ్రాయేలీయుల ఘనకార్యములను ఎట్లు విలువ కట్టుదువు?
12. మానవ ప్రమేయమైన దేవుని రాజ్యము (man dimension of God's king dom) యొక్క అంత్యకాలపు ఏర్పాటు ఎప్పుడు ఆరంభమాయెను?